క్లుప్తంగా

చెక్కుల పంపిణీ



మల్హర్: మండలంలో తాడిచర్ల ఎంపీడీఓ కార్యాలయంలో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను శుక్రవారం ఎంపీపీ చింతలపల్లి మల్హల్‌రావు పంపిణీ చేశారు. తాడిచర్ల, మల్లారం, చిన్నతూండ్ల, పెద్దతూండ్ల, రుద్రారం తదితర గ్రామాలకు చెందిన 45 మంది లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ అయిత కొమల, సర్పంచ్ సుంకరి సత్తయ్య, ఎంపీటీసీ నాగ రాణి, ఏఎస్ఓ శివ తదితరులు పాల్గొన్నారు.

మహిళ అదృశ్యం



మొగుళ్లపల్లి: మండలంలోని నర్సింగాపూర్ గ్రామానికి చెందిన ఇంగ్లీ సంధ్య (25) మహిళ కనిపించడం లేదని ఎస్సై జాడీ శ్రీధర్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. డిసెంబర్ 30న కూలి పని నిమిత్తం బయటికి వెళ్లిన ఆమె తిరిగిరాలేదన్నారు. ఇంటి నుంచి వెళ్లినప్పుడు పంజాబీ డ్రెస్ ధరించి ఉందని తెలిపారు. భర్త రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ఆచూకీ తెలిసిన వారు పోలీస్ స్టేషన్ నం. 87126 58147, 87126 58126 చరవా ణిల ద్వారా సమాచారం అందించాలన్నారు.

పరామర్శ



టేకుమట్ల: మండల కేంద్రానికి చెందిన బోయిని దుర్గయ్య, మచ్చ సరితలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో బాధిత కుటుంబాలను శుక్రవారం ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు పైడి తిరుపతి, కొమురయ్య, మొగిళి, రాజు తదితరులు ఉన్నారు.

మహదేవపూర్‌లో..

మహదేవపూర్: మండల కేంద్రంలోని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాపు కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. దీంతో అతడిని కాంగ్రెస్ రాష్ట్ర యువజన నాయకుడు దుద్దిళ్ల శ్రీనుబాబు శుక్రవారం పరామర్శించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆలయ పూజారి మృతి



వెంకటేశ్వరాచార్యులు (ఫైల్)

టేకుమట్ల: మండలంలోని ఆశిరెడ్డిపల్లి సుప్రసిద్ధ శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ పూజారి దబ్బెట వెంకటేశ్వరాచార్యులు(40) శుక్రవారం ఉదయం అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి చెందారు. వెంకటేశ్వరాచార్యులు అనారోగ్యంతో హనుమకొండలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ.. మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన మృతితో ఆశిరెడ్డిపల్లి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు

వాజేడు: మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలను నిర్వహించారు. క్షయ వ్యాధి లక్షణాలు ఉన్న వారిని గుర్తించి 27 మందికి పరీక్షలు నిర్వహించారు. వైద్యాధికారి మధుకర్, సూపర్ వైజర్ వెంకటరమణ, వెంకటేష్ రావు, కోటిరెడ్డి, రజనీకాంత్ ఉన్నారు.

అయోధ్య రాముడి అక్షింతల ఊరేగింపు



టేకుమట్లలో అయోధ్య రాముడి అక్షింతలతో భక్తులు



భూపాలపల్లి రూరల్: గొర్లవీడులో..

టేకుమట్ల/చిట్యాల: టేకుమట్ల, చిట్యాల మండల కేంద్రాలతో పాటు, ఆయా మండలాల్లోని పలు గ్రామాల్లో శుక్రవారం అయోధ్య రాముడి అక్షింతలను కమిటీ సభ్యులు ఇంటింటికీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు భక్తులతో పాటు సర్పంచ్, ఎంపీటీసీ, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

భూపాలపల్లి రూరల్: మండలంలోని గొర్లవీడు గ్రామంలో అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను శ్రీరామ భక్తుడు సిరున లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో శుక్రవారం ఇంటింటికీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు శివనాత్రి రమేష్, వేణు, కొమురయ్య, నలిమెల సదయ్య, రంగు రవీందర్, చాట్ల రవికుమార్, కందునూరి శంకర్ జడల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

వెంకటాపురం(ఎం): శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు నుంచి వచ్చిన అక్షింతలను శుక్రవారం మండల కేంద్రంలోని ప్రతి ఇంటింటికీ పంపిణీ చేసినట్లు సర్పంచ్ మేడబోయిన అశోక్, పీఏసీఎస్ చైర్మన్ కాసర్ల కుమారస్వామి, శ్రీరామ భక్తులు



వెంకటాపురం(కె)లో..

పల్నాటి రమేష్, చింతిరెడ్డి రమణారెడ్డి, ముప్పు పూర్ణేందర్, కూరెళ్ల రామాచారి, పల్నాటి సురేష్ తెలిపారు. జనవరి 22న అయోధ్యలో రామమందిరం ప్రారంభించనున్న నేపథ్యంలో అదే రోజు ప్రతి ఇంట్లో సూర్యాస్తమయం తరవాత ప్రతి ఇంటి ముందు 5 దీపాలు వెలిగించాలని వారు ప్రజలకు సూచించారు. ఇళ్లను విద్యుత్ దీపాలతో అలంకరించుకొని దీపోత్సవ పండుగను వైభవంగా జరుపుకోవాలని వారు పిలుపునిచ్చారు. అక్షింతలతో పాటు అయోధ్యలోని రామమందిరం చిత్రపటం,



వెంకటాపురం(ఎం)లో..

కరపత్రాలను ఇంటింటికీ పంపిణీ చేశారు.

వెంకటాపురం(కె): అయోధ్య శ్రీరాముడి అక్షింతలు శుక్రవారం మండల పరిధిలోని బెస్తగూడెం గ్రామానికి చేరుకున్నాయి. గ్రామస్తులు అక్షింతలను మండల కేంద్రంలోని వెంకటేశ్వర స్వామి ఆలయం నుంచి భక్తి శ్రద్ధలతో మేళతాళాల నడుమ ఊరేగింపుగా గ్రామానికి తీసుకువెళ్లారు. అనంతరం గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి గ్రామస్తులకు అంక్షితలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



చిట్యాలలో..



దుబ్యాలలో..



టేకుమట్ల: అక్షింతలను పంపిణీ చేస్తూ..

అయ్యప్ప మాలధారులకు ముస్లింల అన్నదానం



స్వాములకు అన్నదానం చేస్తున్న యువకులు



స్వాములకు అన్నం వడ్డిస్తున్న బారిపాషా

మల్హర్: మండలంలోని తాడిచర్ల గ్రామంలో శుక్రవారం అయ్యప్ప మాలధారులకు ముస్లిం యువకులు షేక్ సీలం, సాదిక్, నిషాన్‌పాషాలు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా 50 మంది మాలధారణ స్వాములకు మతాలకతీతంగా అన్నదానం చేశారు. మతాలు వేరైనా మనుషులంతా ఒక్కటే అనే భావనతో అన్నదానం చేసినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

కాటారం: మండల కేంద్రంలోని శ్రీ అనందధర్మ శాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయంలో అయ్యప్ప మాలాధారణ భక్తులకు అంకుషాపూర్‌కు చెందిన రేషన్ డీలర్ ఎండీ. బారిపాషా అనే ముస్లిం అన్నదానం చేశాడు. అయ్యప్పకు సమర్పించే పడి నైవేద్యాన్ని ఎత్తుకొని ఆలయంలో స్వామి వారికి సమర్పించారు. మాలధారణ స్వాములకు స్వయంగా భోజనం వడ్డించారు. అయ్యప్ప స్వాములకు అన్నదానం చేయాలనే కోరిక నెరవేరిందని బారిపాషా సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బారిపాషాను ఆలయ కమిటీ సభ్యులు, గురుస్వాములు శాలువాతో సన్మానించి ప్రత్యేకంగా అభినందించారు. ఆలయ వ్యవస్థాపకుడు బచ్చు అశోక్, ఆలయ కమిటీ అధ్యక్షుడు బచ్చు ప్రకాశ్, ఆలయ కమిటీ ప్రతినిధులు పీచర రామకృష్ణారావు, చీమల రాజు, జక్కు మొగిలి, అయిత వెంకన్న, బొమ్మ ప్రభాకర్‌రెడ్డి, జక్కు రాకేశ్, కొట్టె ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల సమస్యలు పరిష్కరించాలి

భూపాలపల్లి రూరల్: రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ.. జిల్లా సేవాలాల్ సేన అధ్యక్షుడు సురేష్ నాయక్ ఆధ్వర్యంలో నాయకులు మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సురేష్‌నాయక్ మాట్లాడుతూ.. బంజారాల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ సేవాలాల్ జన్మదిన వేడుకలను రాష్ట్రవ్యాప్తంగా అధికారికంగా నిర్వహించుటకు ప్రభుత్వం రూ.10 కోట్లు వెంటనే మంజూరు చేయాలన్నారు. రాష్ట్రంలో నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వంలో బంజారాలను గౌరవించి మంత్రి పదవి వెంటనే కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు ధరావత్ శారదా బాయి, ప్రధాన కార్యదర్శి కీర్తీ



వినతిపత్రం ఇస్తున్న నాయకులు

బాయి, వర్కింగ్ ప్రెసిడెంట్ బానోత్ మధుకర్ నాయక్, జిల్లా ప్రధానకార్యదర్శి గుగులోత్ వాలునాయక్, నాయకులు మధుకర్ నాయక్, రాజ్ కుమార్, రూప్‌సింగ్, రాజునాయక్, లావుడ్య రాజునాయక్, సారమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ కమిటీ చైర్మన్‌గా రాజయ్య

టేకుమట్ల: మండల కేంద్రంలోని సుప్రసిద్ధ శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ నూతన కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ వివరాలను వెల్లడించారు. ఆలయ చైర్మన్‌గా దాసరి రాజయ్య, గౌరవ అధ్యక్షుడిగా రావికంటి యాదగిరి, ప్రధాన కార్యదర్శిగా రేణుకుంట్ల శ్రీధర్, ఉపాధ్యక్షులుగా కొయ్యడ చిరంజీవి, పెండ్యాల శ్రీనివాస్, బొడ్డు సదానందం, మ్యాకల సదయ్య, భూపతి విద్యాసాగర్, కోశాధికారిగా ఎలబోయిన రాజేందర్, ప్రచార కార్యదర్శిగా బూస సమ్మయ్య, సంయుక్త కార్యదర్శిగా బండి మహేందర్, ముఖ్య సలహాదారులుగా నేతుల రాజయ్య, గౌరవ సభ్యులుగా పొలాల సరోత్తంరెడ్డి, ఆది రఘును ఏకగ్రీవం



రాజయ్యను సన్మానిస్తున్న కమిటీ సభ్యులు

గా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్‌గా ఎన్నికైన దాసరి రాజయ్య మాట్లాడుతూ ఆలయ పునఃనిర్మాణానికి, నిత్యారాధనకు కృషి చేస్తానని అన్నారు.

విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

మొగుళ్లపల్లి: విద్యార్థులు కష్టపడి చదువుకోని ఉన్నత స్థాయికి ఎదగాలని సర్పంచ్ నైనకంటి ప్రభాకర్ రెడ్డి అన్నారు. మండలంలోని పిడిసిల్ల సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి అతడి తండ్రి రంగారెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా పిడిసిల్ల, మొట్లపల్లి ప్రభుత్వ పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులకు, పర్లపల్లి శ్రీ శ్రీనివాసా చదువులాలయం ప్రైవేట్ పాఠశాలలని ఐదవ తరగతి విద్యార్థులకు డిక్షనరీలను, పుస్తకాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు కష్టపడి చదువుకొని తల్లితండ్రులకు, ఉపాధ్యాయులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్ర



డిక్షనరీలు పంపిణీ చేస్తున్న ప్రభాకర్‌రెడ్డి

మంలో మాదం సురేష్, ఉపాధ్యాయులు సాజిత్, శ్రీనివాస్, రవీందర్, రాజమౌళి, నర్సింహాస్వామి, సంపత్ కుమార్, శ్రీధర్ స్వామి, రవిప్రసాద్, శ్రీనివాస్, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

దుప్పట్లు, చీరల పంపిణీ

వాజేడు: మండల పరిధిలోని ప్రగళ్లపల్లిలో శుక్రవారం ఎంపీపీ శ్యామల శారద చేతుల మీదుగా గ్రేస్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వృద్ధులకు, వితంతువులకు దుప్పట్లు, చీరలను పంపిణీ చేశారు. వాజేడు, వెంకటాపురం(కె) మండలాల్లోని పలు గ్రామాల నుంచి సుమారు 200 మందికి ఈ దుప్పట్లను, చీరలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పూనెం నరేష్, ఉప సర్పంచ్ కోటేశ్వరావు, యాకోబు, శ్యాం తదితరులు ఉన్నారు.

మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలి



కాటారం: ర్యాలీ నిర్వహిస్తున్న డీఎస్పీ, సీఐ, ఎస్సై



కాటారం: ప్రధాన కూడలిలో మానవహారం



గణపురం: ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు

● డీఎస్పీ గడ్డం రామ్మోహన్‌రెడ్డి

కాటారం: యువత, విద్యార్థులు మత్తుపదార్థాలకు, వ్యసనాలకు దూరంగా ఉండాలని కాటారం డీఎస్పీ గడ్డం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. కాటారం మండల కేంద్రంలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం మాదకద్రవ్యాల నిర్మూలన, డ్రగ్స్, మత్తుపదార్థాల వలన కలిగే అనర్థాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. కాటారం పోలీస్‌స్టేషన్ నుంచి ప్రధాన కూడలి వరకు డీఎస్పీ, సీఐ, ఎస్సై, పోలీస్ సిబ్బంది విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ప్రధాన కూడలిలో మానవహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.. గంజాయి, డ్రగ్స్ లాంటి వాటికి అలవాటు పడి యువత, విద్యార్థులు తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ రంజిత్ రావు, ఎస్సై అభినవ్, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

వ్యాసనాలకు బానిసకావొద్దు

గణపురం: యువత వ్యాసనాలకు బానిసకావొద్దని ఎస్సై మచ్చ సాంబమూర్తి అన్నారు. మత్తు పదార్థాల నియంత్రణపై యువత, విద్యార్థులతో మండలకేంద్రంలో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసిస్తూ సన్మార్గంలో నడువాలని కోరారు. మత్తు పదార్థాలు సేవించే వ్యక్తులతో కాని విక్రయించే వారితో కాని పరిచయాలు పెట్టుకోవద్దన్నారు. మత్తు పదార్థాలు సేవించిన, విక్రయించిన వారిపై చట్ట పరంగా కఠిన శిక్షలు ఉంటాయన్నారు.

మహదేవపూర్‌లో..

మహదేవపూర్: యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దని ఎస్సై రాజ్‌కుమార్ తెలిపారు. మత్తు పదార్థాలు అలవాటు ఉన్న ముగ్గురు వ్యక్తులను పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చారు. అనంతరం మండల కేంద్రలంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. మత్తు పదార్థాలు మదకద్రవ్యలు సేవించిన సరఫరా చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

మంత్రిని కలిసిన ఐటీడీఏ అధికారులు



మంత్రికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న అధికారులు

ఏటూరునాగారం: పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్కను శుక్రవారం ములుగులో ఐటీడీఏ డిప్యూటీ డైరెక్టర్ పోచం, అసిస్టెంట్ ట్రైబల్ వెల్ఫేర్ అధికారి దేశిరాంలు కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఏసీఎంఓ కోడి రవీందర్, గెజిటెడ్ హెడ్మాస్టర్ శ్రీనివాస్, కె. శ్రీనివాస్, సారంగపాణి, నాగేశ్వర్‌రావు కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.

నేడు మంత్రి సీతక్క పర్యటన

వెంకటాపురం(ఎం): మండల కేంద్రంలో జరుగుతున్న ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరణ కార్యక్రమాన్ని పరిశీలించేందుకు మంత్రి ధనసరి సీతక్క శనివారం హాజరుకానున్నట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మిల్కూరి అయిలయ్య శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలపై ప్రజలతో సీతక్క చర్చించనున్నట్లు వెల్లడించారు. మంత్రిగా బాధ్యతలు చేపట్టి మండలానికి వస్తున్న సీతక్కకు ఘనంగా స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

వార్షిక పరీక్షలపై అవగాహన



సదస్సుకు హాజరైన విద్యార్థులు

ములుగు: ట్రస్మా ఆధ్వర్యంలో మండలంలోని ఇంచర్ల సమీపంలో ఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం ప్రైవేట్ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న పదవ తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షలపై అవగాహన సదస్సు నిర్వహించారు. క్రమశిక్షణతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భవానీ హైస్కూల్, లిబర్టీ హైస్కూల్, సాధన హైస్కూల్, బ్రిలియంట్ హైస్కూల్, సెయింట్ ఆంథోనీస్, వెంకటాపురం(ఎం) మండలంలో వేదవ్యాస హైస్కూల్, గోవిందరావుపేట మండలంలో సిద్ధార్థ, ఆదర్శ, మెరిట్ హైస్కూల్ నుంచి 450 మంది విద్యార్థులు, ట్రస్మా అధ్యక్షుడు పోశాల వీరమల్లు, కార్యదర్శి శ్రీనివాసారావు, కోశాధికారి సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆశ్రమ పాఠశాల విద్యార్థినుల ప్రతిభ

ఎస్ఎస్ తాడ్వాయి: గత ఏడాది అక్టోబర్ నెలలో ముంబైలో రంగోత్సవ్ సెలబ్రెషన్స్ జాతీయ స్థాయి చిత్రకళా పోటీల్లో తాడ్వాయి ఆశ్రమ పాఠశాలకు చెందిన 8 మంది విద్యార్థినులు ప్రతిభ చూపి బంగారు పతకాలు సాధించినట్లు ఆశ్రమ పాఠశాల హెచ్ఎం పద్మ తెలిపారు. ఈ పోటీలకు పాఠశాల నుంచి 25 మంది విద్యార్థులు పాల్గొనగా మాధవి, జోత్స్న, సింధు, అనానియా, సంజన, నదియా, వెన్నెల శ్రీ, నవ్య, సుస్మిత, సోనిలు పతకాలు సాధించినట్లు తెలిపారు. పాఠశాల డ్రాయింగ్ టీచర్ రవీందర్ విద్యార్థినిలకు చిత్రకళలపై అవగాహన కల్పిస్తూ మెలకువలు నేర్పించి బంగారు



విద్యార్థినులతో హెచ్ఎం, ఉపాధ్యాయులు

పతకాలు సాధించేట్లు కృషి చేసిన ఆయనను హెచ్ఎం పద్మ సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ప్రజాపాలన గ్రామసభలు

మల్హర్: ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా మండలంలోని 14 గ్రామ పంచాయతీల్లో శుక్రవారం అభ్యర్థుల నుంచి 1093 దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. మల్లంపల్లిలో 5, కొండంపేటలో 23, దుబ్బపేటలో 9, చిన్నతూండ్లలో 19, ఇప్పలపల్లిలో 15, తాడిచర్ల 249, ఎడ్లపల్లి 48, కొయ్యూరులో 33, వల్లెకుంటలో 51, పెదతూండ్లలో 134, మల్లారంలో 101, రుద్రారంలో 135, నాచారంలో 172, అన్సాన్‌పల్లిలో 99 దరఖాస్తులను అభ్యర్థుల నుండి అధికారులు స్వీకరించారు. అలాగే ఇప్పటి వరకు మండల వ్యాప్తంగా 8329 దరఖాస్తులను వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. ప్రజాప్రతినిధుల, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మొగుళ్లపల్లి: మండలంలోని 25 గ్రామ పంచాయతీల్లో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమం ఏడో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి సునీత మాట్లాడుతూ మండలంఓ ఇప్పటి వరకు 11257 అప్లికేషన్లు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కృష్ణవేణి, తహసీల్దార్ సునీత, ఎంపీఓ వీరస్వామి, ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

వెంకటాపురం(కె): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెటిన ప్రజా పాలన గ్రామ సభలు మండలంలో కొనసాగుతున్నాయి. శుక్రవారం మండల పరిధిలోని ఆలుబాక పంచాయతీ ముత్తారం గ్రామంలో అధికారులు ప్రజాపాలన గ్రామసభను నిర్వహించారు. ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలుబాక సర్పంచ్ పూజారి ఆదిలక్ష్మి, పంచాయతీ,



మొగుళ్లపల్లి: దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు

రెవెన్యూ, విద్యుత్ శాఖ అధికారులు ఉన్నారు.

వెంకటాపురం(ఎం): మండలంలోని నాలుగు గ్రామాల్లో 1698 దరఖాస్తులు స్వీకరించినట్లు మండల స్పెషల్ ఆఫీసర్ పిల్లి శ్రీపతి తెలిపారు. వెంకటాపురంలో 1024, రాజేశ్వర్‌రావుపల్లిలో 142, పాపయ్యపల్లిలో 380, తిమ్మాపూర్‌లో 175 దరఖాస్తులు స్వీకరించినట్లు వెల్లడించారు. మండలంలోని తొర్రి చింతలపాడు, రోలుబండ గొత్తికోయ గూడెంలను సందర్శించి గొత్తికోయల నుంచి 25 దరఖాస్తులను తహసీల్దార్ శివకుమార్ స్వీకరించినట్లు ఆయన పేర్కొన్నారు.

ఏటూరునాగారం: మండలంలో జరిగిన ప్రజాపాలనలో ఇప్పటి వరకూ 9712 దరఖాస్తులు వచ్చాయని ఎంపీడీఓ కుమార్ శుక్రవారం తెలిపారు. అలాగే ఇతర దరఖాస్తులు 1704 వచ్చాయని తెలిపారు. ఈ దరఖాస్తుల స్వీకరణ నేటి వరకు సాగుతుందని వెల్లడించారు.

మంగపేట: ప్రభుత్వం హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలులో భాగంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమంలో ప్రజల దరఖాస్తులు వెల్లువ



మల్హర్: దరఖాస్తులు స్వీకరిస్తున్న కార్యదర్శి

లా వస్తున్నాయి. ఈనెల 28 నుంచి ప్రారంభమైన కార్యక్రమం జోరుగా సాగుతోంది. మండలంలో ఏడవ రోజు మంగపేట, తిమ్మంపేట, బాలన్నగూడెం, రాజుపేటలో శుక్రవారం నిర్వహించారు. మంగపేటలో 992, తిమ్మంపేటలో 160, బాలన్నగూడెంలో 395, రాజుపేటలో 706 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ మల్లేశ్వర్‌రావు, ఆర్ఐ కుమారస్వామి, ఏసుదాసు, పంచాయతీ కార్యదర్శి సురేష్, వెంకటరమణ, మాజీ సర్పంచ్ చందర్లపాటి శ్రీనివాస్ ఐకేపీ, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

యాత్రకు వెళ్లిన భవాని మాలధారులు



విజయవాడ యాత్రకు వెళ్తున్న భవాని స్వాములు

వెంకటాపురం(కె): మండల కేంద్రం నుంచి భవాని మాలధారులు శుక్రవారం విజయవాడ యాత్రకు బయలుదేరారు. కార్తీక మాసంలో భవాని మాలను ధరించిన స్వాములు 41 ఒక్క రోజుల పాటు భక్తి శ్రద్ధలతో మండల పూజలు చేసుకోన్న అనంతరం గురుస్వాములతో ఇరుముడులు కట్టించుకోని మండల కేంద్రంలో ఊరేగిపు నిర్వహించిన అనంతరం విజయవాడ యాత్రకు బయలుదేరి వెళ్లారు.